తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
13 అక్టోబర్ 2025
పేజీలు : 8

# ఎస్సారెస్పీ ఫేజ్ -2కు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి

○గోదావరి జలాలను తెచ్చిన ఘనత దామోదర్ రెడ్డిదే

○మాజీ మంత్రి ఆర్డీఆర్ సంతాప సభలో సీఎం రేవంత్ రెడ్డి

○పాల్గొన్న మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు

వార్తా మెయిన్ పేజీలో





## వద్దిరెడ్డి సత్యంరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**పలువురు నాయకులు, హమాలీ సంఘం సభ్యులు**



**గుర్రంపోడు, అక్టోబర్ - 12 (జనంసాక్షి)** ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న గుర్రంపోడు మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్డు నందు గల శ్రీ సాయి ట్రేడర్స్ అండ్ ఎలక్ట్రికల్స్ షాపు ప్రొప్రైటర్ వద్దిరెడ్డి సత్యం రెడ్డికి పలువురు గుర్రంపోడు మండల నాయకులు మరియు గుర్రంపోడు మండల కేంద్ర హమాలి సంఘం సభ్యులు పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. వద్ది రెడ్డి సత్యంరెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకొని ఉన్నత ౖమైన స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. సత్యం రెడ్డి ఆప్త మిత్రులు, శ్రేయోభిలాషులు ముష్టిపల్లి లింగస్వామి ప్రత్యేకంగా సత్యంరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## చిన్నారి భవ్యశ్రీని ఆశీర్వదించిన టీయుడబ్ల్యూజే అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి

**హాలియ, అక్టోబర్ 12, (జనంసాక్షి):** టికే ప్రకాష్ రేణుక దంపతుల ఆహ్వానం మేరకు నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని రెడ్డి ఫంక్షన్ హాల్ నందు చిన్నారి భవ్య శ్రీ ,కౌశిక్ ముదిరాజ్ ల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం లో పాల్గొన్నటియుడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, కార్యదర్శి కలిమెల నాగయ్య, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా యూనియన్ నాయకులు పిట్టల రామకృష్ణ, జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో వారి వెంట నాగార్జునసాగర్ సాక్షి పత్రిక విలేఖరి వెంకట్ రెడ్డి, ఆంధ్రజ్యోతి పత్రిక విలేఖరి నరసింహ, మన తెలంగాణ పత్రిక విలేఖరి కనకరాజు, విజయ క్రాంతి విలేఖరి చందులాల్ నాయక్, జనం న్యూస్ విలేఖరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోటో వర్క్ షాప్ ని సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంఘం అధ్యక్షులు భోగ చంద్రశేఖర్**



**భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి):** ఈనెల 14న భువనగిరి హెూటల్ చాణక్య గ్రాండ్‌లో సోనీ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఫోటో వర్క్ షాప్‌ను ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగ చంద్రశేఖర్ కోరారు. ఫోటోగ్రఫీ రంగంలో మారుతున్న సాంకేతికతను నేర్చుకోవడానికి ఇది మంచి అవకాశం అని ఆయన తెలిపారు.

### 19వ డివిజన్లో యుద్ధ ప్రతిపాదికన

## సంతకాల సేకరణ కార్యక్రమం



**ఖమ్మం, అక్టోబర్ 12(జనం సాక్షి)** మంత్రి తుమ్మల నాగేశ్వరావు పిలుపుమేరకు ఓట్ చోర్ గద్దె చోడ్ కార్యక్రమంలో భాగంగా ముస్తఫా నగర్ 19 వ డివిజన్ సంబానీ నగర్ బోర్డు నందు యువజన నాయకులు తుమ్మల యుగంధర్ పాల్గొన్నారు.ఇంటింటికి తిరిగి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. రాహుల్ గాంధీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలో తుమ్మల గారి ఆదేశానుసారం ఇట్టి కార్యక్రమం చేపట్టామని ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని,400 మందికి పైగా కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఓటు చోరీ కార్యక్రమంలోఅని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఓటు చోరీ కార్యక్రమం అనికాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎప్పుడు మంచి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న ప్రజల మద్దతు ఉంటుందని వారు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పువ్వుల దుర్గాప్రసాద్ తుపాకుల యల గొండ స్వామి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



తుంగతుర్తి మండల కేంద్రంలో జరిగిన మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభలో ఆర్డీఆర్ చిత్రపటానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ కుమార్, బూడిద బిక్షమయ్య గౌడ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు ఒంటెద్దు నర్సింహ రెడ్డి, చింతల వెంకటేశ్వర్ రెడ్డి

# తిమ్మాపూర్ భూనిర్వాసితులకు రావాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిన చెల్లించాలి

భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ మాట్లాడుతూ 11వ తేదీ న జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశానికి వస్తున్నారు. కాబట్టి ప్రజాస్వామ్యబద్ధంగా నాయకులు మంత్రికి ఐకేపీ సెంటర్లు త్వరితగతిన ప్రారంభించాలని రైతులకి ఇవ్వవలసిన రెండు లక్షల రుణమాఫీ త్వరితగతిన చేయాలని అదే విధంగా తిమ్మాపూర్ భూనిర్వాసితులకు రావాల్సిన నష్టపరిహారాన్ని త్వరితగతిన చెల్లించాలని వినతి పత్రాన్ని ఇవ్వడానికి వచ్చిన బిజెపి నాయకులను అనుచితంగా కొంతమంది



పోలీసులు ఉద్దేశపూర్వకంగా నాయకులని అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లో మూడు గంటల పాటు నిర్బంధించి ఇబ్బంది కలిగించడాన్ని ఖండించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శులు అచ్చయ్య, చందా మహేందర్ , అప్పల యాదిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పొన్నాల శేఖర్ రెడ్డి , వేముల నరేష్, జిల్లా సెక్రటరీలు



కామిటికారి కృష్ణ , వైజయంతి , లక్ష్మీనారాయణ , పట్టణ అధ్యక్షులు బలరాం మరియు భువనగిరి మండల అధ్యక్షులు చీరిక సురేష్ రెడ్డి, మరియు కాలభైరవ, కార్యాలయ కార్యదర్శి మంగు నరసింహారావు మీడియా కన్వీనర్ ఆకుతోట రామకృష్ణ మరియు బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్ , వినోద్ నాయక్ , సిద్ధూ నరేష్ యాదవ్, రాములు, మల్లికార్జున్ , పాల్గొనడం జరిగింది.



తుంగతుర్తిలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన కుమారుడు సర్వోత్తమ్ రెడ్డిని పరామర్శించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్,నాయకులు సుంకరబోయిన రాజు, బొల్లె సైదులు, మీర్ అక్బర్,గుంటూరు విజయ్, మామిడి ఉదయ్

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట (జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలమర్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1992-93 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి తమ గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకొక్కరుగా మాట్లాడి పాఠశాల జ్ఞాపకాలు,ప్రస్తుతం తమ స్థితిగతులను తెలిపి ఆనందంగా గడిపారు. కష్టాల్లో ఉన్న మిత్రులను ఆదుకోవాలని, పాఠశాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు దేవరశెట్టి జనార్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాటి గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## విశ్వజన కళామండలి వార్షికోత్సవ సభ
# విజయవంతం చేయాలి

**కోదాడ, అక్టోబర్ 12 (జనంసాక్షి):**
కోదాడలో స్థానిక అమ్మ మెడికల్ ఏజెన్సీ వద్ద విశ్వజన కళామండలి, మూల వాసుల సంఘ నాయకుల సమావేశం ఆదివారం నిర్వహించారు. గుండెపంగు రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ గేయ రచయిత, ప్రజా వాగ్గేయకారులు మాస్టార్జీ విచ్చేసి మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే విశ్వజన కళా మండలి 50వ వార్షికోత్స సభలను విజయవంతం చేయాలని, అభిమానులు కళా పోషకులు, అందరు కూడా అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విశ్వజన కళామండలి జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా విశ్వజన కళా మండలి 50వ వార్షికోత్సవ సభలను విజయవంతం చేయుటకు ఐదు విభాగాలుగా కమిటీలు ఏర్పాటు చేశామని ఆ కమిటీ సభ్యులను ఈరోజు ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధం పాండు, పాస్టర్. ఇస్మాయిల్, మాతంగి శైలజ, బచ్చలకూర సురేష్, తమలపాకుల సైదులు, ఏర్పుల తిరుప్, కర్ల ప్రసాద్, లీల, కుడుముల ప్రశాంత్, కుడుముల రాంబాబు, గడ్డం యేసు, మంత్రి ప్రగడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిజేయు జిల్లా ఉపాధ్యక్షులు రహమాన్

**భువనగిరి, అక్టోబర్ 12(జనం సాక్షి)**
బీబీనగర్ మండలానికి చెందిన ఆత్మీయ మిత్రుడు సిలివేరు రాజు మమత వివాహ మహోత్సవ కార్యక్రమం మండల కేంద్రంలో పి ఆర్ జి గార్డెన్స్ లో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ అబ్దుల్ రెహమాన్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు కృష్ణ,ఫెరోజ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఠాగూర్ విద్యానికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని ఠాగూర్ విద్యానికేతన్ లో 1996 -97 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం బ్రహ్మాండ్లపల్లి ప్రభాకర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరూ 28 ఏళ్ల తర్వాత కలుసుకోవడం పట్ల



ఆనందం వ్యక్తం చేశారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలుకరించుకొని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో తాము నేడు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యతోనే ఏదైనా సాధ్యమని అన్నారు. నాడు తాము విద్యా నేర్పిన విద్యార్థులు నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ, రమణ, పద్మరేఖ, నాటి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఓ రాజకీయ కుట్ర

## ○విలేకరుల సమావేశంలో మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్




**ఖమ్మం, అక్టోబర్ 12, (జనంసాక్షి) :** ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యతపై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరిగిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అండ్ రాక్స్ డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ మాట్లాడుతూ... దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? రేవంత్ రెడ్డి, చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా..? వారు జనాభా దామాషా ప్రకారం ముఖ్యమంత్రి పదవులను ఇచ్చేస్తారు అని ప్రశ్నించారు..? ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే. బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని ప్రధాని మోడీ దేశం మొత్తం చేశాడని విమర్శించారు. శాస్త్రీయతలేని రాష్ట్ర జనాభా లెక్కలతో ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ జీ అని నిలదీశారు. అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ ఉప-కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు..? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నించి నిలదీశారు. తెలంగాణ, ఆంధ్ర ముఖ్యమంత్రులు రేవంత్, చంద్రబాబు మాల సామాజిక వర్గంపై కుట్రపన్ని అణిచి వేస్తున్నారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనన్నారు. తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోర అన్యాయం అన్నారు. చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు, రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప, జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాల న్నారు. రిజర్వేషన్ల బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులరా.. మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి, మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండని గొంతెత్తారు. తెలుగు రాష్ట్రాల్లో మాల సామాజికవర్గం పూర్తిగా ఉనికిని కోల్పోయామని, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాలశౌరి, తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



## పాత్రికేయుడిని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

**బూర్గంపహాడ్ అక్టోబర్ 12 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల "జనంసాక్షి" విలేకరి శ్రీనివాస చారి కి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయనను మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పరామర్శించారు. వైద్య చికిత్సల అనంతరం ఆయన ఆసుపత్రి నుంచి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో బూర్గంపహాడ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద నాగరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, మండల నాయకులు కైపు శ్రీనివాస్ రెడ్డి, గుద్దేటి ప్రవీణ్ కుమార్, భజన ప్రసాద్, ప్రభాకర్, పాసికంటి నాగ మురళి, కాంగ్రెస్ యువజన నాయకులు శివ కుమార్, చిప్పా రాజు, మాడిశెట్టి లక్ష్మణ్, మాజీ వార్డ్ మెంబర్ ధర్మయ్య, సిపిఎం పార్టీ రాయల వెంకటేశ్వర్లు, తాతనబోయిన చంద్రం, కుట్టి ప్రసాద్ తో పాటు పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## రేపు రాష్ట్ర బందును విజయవంతం చేయండి



**టేకులపల్లి, అక్టోబర్ 12(జనంసాక్షి):**

బీసీ సంఘాల అధినేత జాతీయ నాయకుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 14వ తారీఖు( రేపు) మంగళవారం తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందును విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొమ్మెర్ల వరప్రసాద్ కోరారు. టేకులపల్లి మండలంలో ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన వారందరూ రాజకీయాలకతీతంగా 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం కోసం ఈ బందులో పాల్గొనాలని, టేకులపల్లి మండల కేంద్రంలో నిర్వహించే ధర్నాకు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పత్తి మద్దతు ధర రూ.15,000 ప్రకటించాలి

### సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్



**టేకులపల్లి, అక్టోబర్ 12(జనంసాక్షి):**

ఖరీఫ్ సీజన్లో పత్తి సాగు చేసిన రైతులకు అతివృష్టి మూలాన పెట్టుబడులు పెరిగి భారీగా దిగుబడులు తగ్గడంతో పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. తగ్గిన దిగుబడులతోపాటు పత్తి నాణ్యత లేదంటూ వ్యాపారు ఇష్టానుసారముగా అతి తక్కువ ధరలకు కొనుగోలు చేయడంతో పత్తితీత కూలీలకు సరిపోయే పరిస్థితులు కనపడకపోవడంతో రైతులు ఆందోళన చెపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పత్తి రైతులను ఆదుకోవాలని, మద్దతు ధర కనీసం క్వింటాకు 15,000 రూపాయలు చెల్లించాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ డిమాండ్ చేశారు.ఈ ఏడాది కఠిన వాతావరణ పరిస్థితులు, పెరిగిన ఎరువుల, పురుగుమందుల, ధరలు రైతులపై తీవ్రమైన భారం మోపాయని అన్నారు.ప్రత్యేకంగా పత్తి పంట సాగు చేస్తున్న చిన్న, మధ్యతరగతి రైతులు ఉత్పత్తి వ్యయాలు అధికంగా ఉండటంతో తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర రైతులకీ సరిపడదని, పత్తి క్వింటాకు రూ.15,000 మద్దతు ధరను కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల కష్టాన్ని గుర్తించి, వారి చెమటతో పండించిన పత్తికి న్యాయమైన ధర అందించడం ప్రభుత్వ ధర్మమని అన్నారు. పత్తి రైతులకు కనీస మద్దతు ధర రూ.15,000 లు ప్రకటించకపోతే సేవాలాల్ సేన రైతులతో కలిసి ఉద్యమానికి దిగుతుందని హెచ్చరించారు.పత్తి పంటను గిట్టుబాటు ధర కల్పించడం అంటే రైతును రక్షించడం అవుతుందని గుర్తుచేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పత్తి పంటకు వెంటనే మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.



## తోటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**భువనగిరి, అక్టోబర్ 12(జనంసాక్షి)**

కలిసిమెలిసిచదువుకున్న చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బీబీనగర్ మండల పరిధిలోని మాదారం గ్రామం పంజాల పాండు ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందగా స్నేహితుని భార్య పిల్లలకు బొల్లేపల్లి ఉన్నత పాఠశాలలో 1998- 99 పదవ తరగతి తనతో చదువుకున్న మిత్రులందరు కలిసి 46,500 /- రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిల్లి భాస్కర్, రెడ్డి నాయక్, చంద్ర పాల్, గంగాపురం కిషోర్, బాలరాజు, శ్రావణ్ కుమార్, వెలువర్తి కమలాకర్, బొబ్బల మాధవరెడ్డి, శ్రీరాం నరసింహ, సందెల భాస్కర్, శేఖర్, చింతల వెంకటేష్, గోదా నవీన్ కుమార్ మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 14న బీసీల రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలి

టేకులపల్లి, అక్టోబర్ 12 (జనంసాక్షి):

ఈ నెల 14న బీసీల రాష్ట్ర బంద్ కు జయప్రదం చేయాలని టేకులపల్లి మండల బీసీ సంఘాల నాయకులు ఆదివారం పిలుపునిచ్చారు.టేకులపల్లి మండల కేంద్రంలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించి, బంద్ పిలుపుకు మద్దతు తెలపాలని నాయకులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు అయ్యేలా చొరవ చూపాలని కోరారు. బంద్ రోజున వ్యాపార సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ కూడా మూసివేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ బంద్ విజయవంతం చేయాలని ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. టేకులపల్లి మండల బీసీ కుల సంఘాల నేతలు నర్సింగ్ లక్ష్మయ్య, మావునూరి రమేష్, తౌడోజు బిక్షమయ్య, గాడేపల్లి రాములు, చిర్రా వెంకటయ్య, డోర్నాల శ్రీను, లక్కినేని వెంకన్న, కట్టుకొజ్వల సురేష్, ఉరిమెళ్ళ యదాచారి, అనంతుల వెంకన్న, పి హరినాథ్ బాబు, లక్కినేని వెంకటేశ్వర్లు, కే వెంకటేశ్వర్లు, ఎన్ కోటయ్య పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



**కనగల్, అక్టోబర్ 12 (జనంసాక్షి)**

కురంపల్లి గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆయుధగోని వెంకన్న గౌడ్-పుష్పలతల కుమార్తె ఇందుప్రియ (ప్రియా) వివాహం రామచంద్రాపురం గ్రామవాసి బల్గూరి విక్రమ్ గౌడ్ తో జి ఎల్ ఆర్ గార్డెన్ లో ఆదివారం జరిగింది. వెంకన్న ఆహ్వానం మేరకు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట కనగల్ పిఏసిఎస్ చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య గౌడ్, రేగట్టే మాజీ సర్పంచ్ కదారి కృష్ణయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు బల్గూర వెంకన్న గౌడ్, బల్గూరి బద్రి గౌడ్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, బుసి గంపల యాదయ్య, బల్గూరి నగేష్ గౌడ్, ఆవురేసి శ్రీను, కదిరే శ్రీశైలం, తదితరులున్నారు.

## పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎనగందుల అశోక్



**తుంగతుర్తి అక్టోబర్ 12 (జనంసాక్షి)**

మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో ఆదివారం పద్మశాలి సంఘం ఎన్నికలు నిర్వహించారు.ఈ మేరకు అధ్యక్షులుగా ఎలగందుల అశోక్, ఉపాధ్యక్షుడిగా ఎనగందుల చిన్న అశోక్, ప్రధాన కార్యదర్శిగా ఎనగందుల కమలాకర్ నుఎన్నుకున్నారు ఈ మేరకు నూతన అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ పద్మశాలి సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు కోటరాజు, పద్మశాలి సంఘం పెద్దలు పద్మశాలి సంఘం కులస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బీజేపీ ఓటు చోరీలపై సంతకాల సేకరణ కార్యక్రమం

## ❑ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పిలుపు





**రఘునాథపాలెం , అక్టోబర్ 12 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారి ఆదేశాల మేరకు ఎ ఐ సి సి, పి సి సి పిలుపు మేరకు ఖమ్మం నియోజకవర్గం పరిధిలో "ఓటు చోరీకి వ్యతిరేకంగా %-% ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం" సంతకాల సేకరణ కార్యక్రమం ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో భాగంగా పాపటపల్లి గ్రామం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శిస్తూ, డోర్ టు డోర్ పద్ధతిలో బూత్ వారీగా సంతకాల సేకరణ చేపట్టారు. ప్రజల్లో చైతన్యం పెంచుతూ "ఓటు హక్కు పవిత్రమైనది – దాన్ని దోచుకునే కుట్రలను ప్రజలు తిరస్కరించాలి" అనే నినాదాలతో గ్రామం మార్మోగింది. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ,"బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ, ప్రజల ఓటు హక్కును కబళించేందుకు కుట్రలు పన్నుతోంది. తప్పుడు ప్రచారాలు, డబ్బు, భయపెట్టే రాజకీయాలు ఇక సాగవు. రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నాయకత్వంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం దేశవ్యాప్తంగా కొనసాగుతుంది" అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరింత విస్తరించేందుకు, గ్రామస్థాయిలో పార్టీ పాదాన్ని బలపరచేందుకు ఈ సంతకాల సేకరణ ఉద్యమం దోహద పడుతుందని కార్యకర్తలు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమానికి విశేషంగా స్పందించి, పెద్ద ఎత్తున సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుంపటి నగేష్, ఆరెంపుల వెంకటేశ్వర్లు (బాబు), దుంపటి లక్ష్మణ్, ఇనాపల పరుశురాం, బోడ భాస్కర్, బోడ రమేష్, భూక్యా రామకృష్ణ, రాంబాబు, శంకర్, జూకంటి మాధవచారి, తగరం ఆనందరావు, తోట లక్ష్మణ్, సిగ వెంకయ్య, సిగ శాంసన్, గంగుల రాజా, గంగుల రామలింగం, ఇనాపల శివసాయి, గౌండ్లపాటి తిరుమల బాబు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భానుపురి క్రాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** దీపావళి పండుగ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయనున్న టపాసుల దుకాణాలకు గాను భానుపురి క్రాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షులుగా పిడమర్తి మధు, గౌరవ సలహాదారులుగా పాలవరపు రాజేష్, ధార పూర్ణచందర్, ఉపాధ్యక్షులుగా జన్నపాల రాహుల్, కార్యదర్శిగా పోలోజు వినయ్, సహాయ కార్యదర్శిగా మాచర్ల ఉపేందర్, కోశాధికారిగా శిల్ప అజయ్, సహాయ కోశాధికారిగా కోసూరి సందీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పిడమర్తి మధు మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ఎప్పటి మాదిరిగానే అధికారులు చెప్పిన స్థలంలో నిబంధనలకు లోబడి దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు నిర్ణయించుకున్నట్లు తెలిపారు. అధికారులు సూచించిన స్థలంలో కాకుండా బయట ఎవరైనా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తే అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు టపాసులను అధికారులు నిర్ణయించిన స్థలంలో ఏర్పాటు చేసిన దుకాణదారుల వద్దనే కొనుగోలు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా కొమరం భీమ్ 85వ వర్ధంతి వేడుకలు




టేకులపల్లి, అక్టోబర్ 12(జనంసాక్షి): మండల కేంద్రంలో కొమరం భీం 85 వర్ధంతి వేడుకలను తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ కోకన్వీనర్ రాష్ట్ర జేఏసీ వైస్ చైర్మన్ కల్తి సత్యనారాయణ కొమరం భీమ్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొమరంభీమ్ నిజాం నిరంకుశ పాలనను సవాల్ చేసిన గోండు వీరుడు కొమరం భీ ఆజన్మహక్కు ఆయన జల్, జంగిల్, జమీన్ తమకు కావాలంటూ అడవిబిడ్డల కోసం కొదమసింహంలా పోరు సలిపి, నైజాం నవాబ్ ఆసఫ్ అలీ ఖాన్ ఆంగ్లేయుల గుండెల్లో రైలు పరిగెత్తించిన గండర గండుడు కొమరం భీమ్ అన్నారు. సెప్టెంబర్ 28న భద్రాచలం ధర్మ యుద్ధం ఆ సభ ఆదివాసి జన సంహోని చూసి తట్టుకోలేక కొంతమంది లంబాడి నాయకులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ పై తప్పుడు కేసులు పెడుతూ ఆదివాసుల ఉద్యమా అణచివేయడానికి కుట్రలు పన్నుతున్నారని వారి తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని బీర్సా ముండా సోయం గంగులు రాంజీ గోండు వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న యువకుడు ఉద్యమ వీరుడు అరుణ్ కుమార్ ఇలాంటి 100 కేసులు పెట్టిన భయపడ బోరని ఆదివాసులు నీతికి నిజాయితీకి నిలువెత్తుట అద్దమని, శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే కొంతమంది లంబాడి నాయకులు రెచ్చగొడుతు అవాకులు చవాకులు చేస్తున్నారని అన్నారు. వారు నోరు అదుపులో ఉంచుకోకపోతే తరవాత పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అరుణపై పెట్టిన కేసును భాజాతుగా కొట్టివేయాలని, తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన నివేదికకు వెంటనే సమాధానం పంపించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి నాయకులు మాడే రామకృష్ణ,మండల తుడుం దెబ్బ కోశాధికారి ఈసాల రవి దొర, మాడే నవీన్, వాసం అనిల్, వాసం శ్రీను, పూణెం దేవరాజు, పూణే వెంకటేశ్వర్లు, మోకాళ్ళ రవీందర్, ముడిగా హరీష్, పూణెం నాగరాజ్, ఈసం సత్యం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ప్రయోగశాలగా వాడుకుంటున్నారు

### మాజీ జెడ్పీటిసి కొనకండ్ల

**చంద్రుగొండ,అక్టోబర్ 12 (జనంసాక్షి):** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని ప్రయోగశాలుగా మార్చారని మాజీ జెడ్పీటిసి కొనగండ్ల వెంకటరెడ్డి విమర్శించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీ బిల్లు పై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఎన్నికల లబ్ధి కోసమే 42% బిల్లు ప్రవేశపెట్టి వారే తిరిగి కోర్టుకు వెళ్లి వాటిని ఆపించారని ప్రజలను వంచన చేసి ఓట్లు పొందాలనుకుంటే ప్రజలు అమాయకులు కాదని ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పార్టీ అమలు గాని హామీలతో వచ్చిందన్న విషయాన్ని తెలుసుకున్నారని ఆయన విమర్శించారు. బీసీలకు అగ్రవర్ణాలకు మధ్య చిచ్చుపెట్టే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉందనే విషయాన్ని తెలుసుకొని ఎన్నికలను ఏదో రకంగా ఆపాలనే ఉద్దేశంతోటే కోర్టులకు వెళ్లి స్టేలు తెచ్చుకుంటున్నారని విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీ వైపే ఉంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూపతి రమేష్ మంద అనిల్ భానుత్ రంగా తదితరులు పాల్గొన్నారు.



## నగరంలో ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ

ఖమ్మం , అక్టోబర్ 12 (జనం సాక్షి): ఎఐసిసి-పిసిసి పిలుపులో భాగంగా ఖమ్మం నగరంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు టూ టౌన్ పరిధిలోని 50,51,52,58 డివిజన్లు నందు ఓట్ చోరి కార్యక్రమంలో భాగంగా సంతకాల సేకరణ జరిగింది..అనంతరం స్థానిక కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షతన జరిగిన సభలో కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ , టూ టౌన్ ఇన్ చార్జ్ కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ మన ఓట్లను చోరి చేసి దేశంలో బిజెపి పరిపాలన కొనసాగిస్తుందని వీటిని తిప్పి కొట్టే ప్రయత్నంలో భాగంగా మన మంత్రివర్యులు తుమ్మల గారి పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో కెకెసి జిల్లా అధ్యక్షుడు సి హెచ్ విప్లవ్, ఆయా డివిజన్ల నాయకులు సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, నల్లమల వేణు, వాంకుడోత్ బేబీ, కుంచెపు ఆశయ్య, నల్లమల సుధాకర్, గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, చెరుకూరి పాల్గొన్నారు వెంకట్ నాయుడు, కాసిన్ని శ్రీనివాసరావు, సోమా సత్యనారాయణ, సీతక్క, బాబు, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు సీజ్ కేసు నమోదు

## మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య





**మాడ్గులపల్లి అక్టోబర్ 12(జనంసాక్షి):**
ఆదివారం తెల్లవారుజామున మాడ్గులపల్లి మండలం కల్వలపాలెం రామ శివారులోని పాలేరు వాగు నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా యదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఉప్పునూతల నాగరాజు, చిట్యాల ప్రవీణ్ , చిట్యాల సురేష్ లను అదుపులోకి తీసుకొని ట్రాక్టర్ లను సీజ్ చేయడం జరిగిందని మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగతనంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు వెంటనే పోలీసులతో మెరుపు దాడి చేసి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను ఇసుకతో సహా పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆయన అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన ట్రాక్టర్ యజమానుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



# లింగయ్య ఆశయాలు నెరవేర్చడమే ఘనమైన నివాళి

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు



**పెన్ పహాడ్ అక్టోబర్ 12 (జనంసాక్షి) :**
సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు వల్దాస్ లింగయ్య ఆశయాలు సాధించడమే ఆయనకు నిజమైన నివాళు లని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో ప్రజా కళాకారుడు, ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ వల్దాస్ లింగయ్య అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఆయన పార్థిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి మాట్లాడారు. గ్రామంలో సిపిఎం నాయకులు లింగయ్య ప్రజానాట్యమండలిలో చురుకుగా పాల్గొని ఆటపాటలతో ఆడేవారని పుట్టిన ఊరు ధర్మపురం కుటుంబ ఆర్థిక ఇబ్బందుల వల్ల హైదరాబాదులో పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారని ఆయన ఆరోగ్యం సహకరించకపోవడం వల్ల హైదరాబాదులో కన్నుమూశారని తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన స్వగ్రామం ధర్మాపురంలో ఆయన మృత దేహాన్ని సిపిఎం నాయకులు, వివిధ రాజకీయ పార్టీల, నాయకులు, అధికారులు అభిమానులు పెద్ద ఎత్తున అంతిమయాత్రకు హాజరు కాగా నిరుపేద ఓ దళిత కుటుంబంలో పుట్టి చిన్న వయసులోనే కమ్యూనిస్టు పార్టీ చేసే ప్రజా పోరాటాలకు ప్రజానాట్యమండలో చేరి విద్యార్థి యువజన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ప్రజానాట్యమండలి కళాకారులు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి, ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏల్పుల వెంకన్న,మాజీ ఎంపిటిసి నెమ్మది లక్ష్మి,శాఖ కమిటీ సభ్యులు నెమ్మాది లింగయ్య,సైదులు,సోమయ్య, వెంకులు,తదితరులు ఉన్నారు...

# దామన్న మృతి పార్టీకి,ప్రజలకు తీరని లోటు

### ○శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ కి దామన్న పేరు పెట్టడం హర్షణీయం

### ○దామన్న స్ఫూర్తితో ముందుకెళ్తాం సంతాప సభ లో ప్రమోద్ కుమార్



**భువనగిరి, అక్టోబర్ 12(జనం సాక్షి)**
మాజీ మంత్రి వర్యులు , రాంరెడ్డి దామోదర్ రెడ్డి మృతి రాష్ట్ర ప్రజలకు,ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ పరిశీలకుడు పోత్నక్ ప్రమోద్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు లో మాజీ కౌన్సిలర్ రాచమల్ల రమేష్ అధ్యక్షతన జరిగిన సంతాప సభ లో ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ రెండు సార్లు మంత్రిగా ,5 సార్లు శాసనసభ్యుడిగా, యువజన కాంగ్రెస్ నాయకునికా పీసీసీ ఉపాధ్యక్షులుగా ,ఏఐసీసీ సభ్యునిగా అనేక ఎన్నికల్లో పార్టీ ఇంచార్జ్ గా పనిచేసిన వ్యక్తి దామన్న అని వారి చిరకాల కోరిక అయిన శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ఫేజ్ 2 కి దామన్న పేరు పెట్టడం హర్షణీయమని ,ఈ సందర్భంగా రాష్ట ప్రభుత్వానికి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,జిల్లా మంత్రులు వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్,సీనియర్ నాయకులు డి.రాములు, భువనగిరి పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎండి అతహర్ ,ధర్మ శాల అధ్యక్షులు మంచికంటి కృష్ణమూర్తి, యువజన నాయకుడు బింగి నరేష్ ,జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు నాకోటి రాము, పట్టణ అధ్యక్షులు కాల్య నాగరాజు,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎండి నేహాల్,మహిళా కాంగ్రెస్ నేత దేవరంగుల కవిత ,తదితరులు పాల్గొన్నారు.

### నవోదయ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో

# డీఎస్పీగా ఎంపికైన శ్రీకాంత్ కు ఘన సన్మానం..



**గుర్రంపోడు:అక్టోబర్ 12 (జనంసాక్షి )**
గుర్రంపోడు మండలం జిన్నాయి చింత గ్రామానికి చెందిన ముడుసు శ్రీకాంత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాల్లో డి.ఎస్.పి గా ఎంపికైన సందర్భంగా ఆదివారం శ్రీకాంత్ చదువుకున్న గుర్రంపోడు మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల యాజమాన్యం 2004-05 పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నవోదయ ఉన్నత పాఠశాల ఆవరణలో శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకాంత్ చిన్నప్పటినుండి ఎంతో పట్టుదలతో శ్రమించి డీఎస్పీగా ఎంపిక కావడం తమ పాఠశాలకు ఎంతో గర్వ కారణమని అన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. తాను సాధించిన ఈ గొప్ప విజయం వెనుక తన యొక్క ఉపాధ్యాయుల కృషి అమూల్యమైనదని తెలియజేశారు. తన విజయం తన అమ్మమ్మ కాశమ్మకు అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహారెడ్డి,రావుల వెంకటనారాయణ గౌడ్,పన్నాల గోపాల్, సత్యం,జహంగీర్, శ్రీనివాస్ ,స్వప్న, నేహా, చంద్రమోహన్,పూర్వ విద్యార్థులు నారాయణ, రొండి ఏడుకొండలు,రవి,శ్రీధర్, కొండలు, శివ, వెంకటేష్,శ్రీనివాస్, ప్రకాష్, చంద్రకళ, హసీనా ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ సాగర్ ఫేజ్ 2 కు ఆర్ డి ఆర్ పేరు పెట్టడం సమంజసం కాదు

## బుర్ర శ్రీనివాస్ సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు



**తుంగతుర్తి అక్టోబర్ 12 (జనంసాక్షి)**
శ్రీరామ్ సాగర్ రెండో దశకు మాజీ మంత్రి స్వర్గీయ ఆర్ దామోదర్ రెడ్డి పేరు నామకరణము చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం సమంజసం కాదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తుంగతుర్తిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సారెస్పీ రెండవ దశ ద్వారా ఎడారిల ఉన్న ఈ ప్రాంత రైతాంగానికి గోదావరి జలాలు రప్పించాలని వామపక్ష ఆధ్వర్యంలో ఆనాడు ఎన్నో ఉద్యమాలు చేశామని తెలిపారు. అప్పటి ఎంపీ స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి అనేకసార్లు పార్లమెంటులో సూర్యాపేట తుంగతుర్తి నియోజకవర్గం గోదావరి జలాలు అందించాలని దీంతో ఎడారిగా ఉన్న ఈ ప్రాంతం శశశ్యామలంగా మారుతుందని తన గళాన్ని వినిపించాడని అన్నారు. వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేయడం జరిగిందన్నారు. అందుకే శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని దానికి నాయకత్వం వహించిన భీమిరెడ్డి నరసింహారెడ్డి ,మల్లు స్వరాజ్యంల పేర్లు నామకరణం చేయాలి అని అన్నారు. గతంలోని వీరి పేర్లు పెట్టాలని కమ్యూనిస్టు పార్టీలు ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగిందని అన్నారు. కానీ నేడు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారి సంతాప సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందిన రాష్ట్ర మంత్రులు, ఎస్సారెస్పీ ఫేజ్ 2 కు దామోదర్ రెడ్డి పేరు పెట్టాలనడం దురదృష్టకరమని విమర్శించారు . సిపిఎం పార్టీకి ఈ తుంగతుర్తి ప్రాంతంలో ఉన్న వామపక్షాలకు దామోదర్ రెడ్డి మీద కానీ వారి కుటుంబ పై గానీ ఎలాంటి వ్యతిరేకత లేదన్నారు. ఈరోజు వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో ఎలాంటి గౌరవం ఇచ్చిన సిపిఎం పార్టీ వ్యతిరేకించదని అన్నారు. కానీ గోదావరి జలాలను ఎస్సారెస్పీ రెండవ దశ పూర్తి చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందనికారణంతో వామపక్షాల ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాలు జరిగినట్లు తెలిపారు. వామపక్షాల ఉద్యమాలకు తలొగ్గిన అప్పటి ప్రభుత్వాలు ఎస్సారెస్పీ కాలువల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. వామపక్షాలు ఆనాడు ఉన్న సిపిఎం పార్టీ అగ్ర నాయకులు ఈ ప్రాంత వాసులు భీమిరెడ్డి నరసింహారెడ్డి, మల్లు వెంకట్ నరసింహ రెడ్డి, మల్లు స్వరాజ్యం ,సారంపల్లి మల్లారెడ్డి ,లాంటి ఎందరో వామపక్ష నాయకులు ఉద్యమాలు ధర్నాలు చేశారని అన్నారు. ఈరోజు ఎస్సారెస్పీ ఫేజ్ 2 ను ఆర్డిఆర్ గా నామకరణ చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం మహనీయుల త్యాగాలను అవమానపరచకూడదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు.